మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :202 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 20-12-2024 పేజీలు :4 వెల : 2రూ

# కేటీఆర్‌పై కేసు నమోదు



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, డిసెంబర్ 19: ఫార్ములా ఈ కార్ రేస్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేసు నమోదు అయ్యింది. కేటీఆర్‌తో పాటు ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌పైనా ఏసీబీ కేసు నమోదు చేసింది. అలాగే ప్రైవేట్ కంపెనీ సీఈవో బీఎల్ఎన్ రెడ్డిపై కూడా కేసు నమోదు అయ్యింది. ఏ1గా కేటీఆర్, ఏ2 ఐఏఎస్ అరవింద్ కుమార్‌ను చేరుస్తూ ఏసీబీ కేసు ఫైల్ చేసింది.ఫార్ములా ఈ రేస్ వ్యవహారానికి సంబంధించి విచారణ జరపాలంటూ ఏసీబీకి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కొద్దిసేపటి క్రితమే ఈ కేసుకు సంబంధించి ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. 2023, ఫిబ్రవరి 11న ఎంతో ప్రతిష్టాత్మకంగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం హుస్సేన్ సాగర్ చుట్టూ దాదాపు 2.8 కిలోమీటర్ల ఈ కార్ రేసింగ్ పెట్టింది. అయితే ఈ కార్ రేసింగ్ వ్యవహారినికి సంబంధించి దాదాపు రూ.55 కోట్ల వరకు ఆర్థిక శాఖ అనుమతి లేకుండా సంబంధిత డిపార్ట్‌మెంట్ అనుమతి లేకుండానే విదేశీ కంపెనీకి నిధులు విడుదలయ్యాయి. అయితే రూ.55 కోట్ల వ్యవహారంలో అవకతవకలు జరిగాయని, నిధుల దుర్వినియోగం జరిగాయని ఇప్పుడు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించింది. ఈ నిధుల గోల్‌మాల్‌పై విచారణకు సర్కార్ ఆదేశించింది. ఆర్థికశాఖ అనుమతులకు సంబంధించి ఎక్కడా రికార్డ్స్‌లో లేకపోవడంతో అనుమానాలు వ్యక్తమయ్యాయి. విదేశీ కంపెనీలకు ఇంత భారీ మొత్తాన్ని ఎలాంటి అనుమతులు లేకండా ఏ విధంగా అప్పగించారని దానిపై స్పష్టత లేకుండాపోయింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.ప్రజా ప్రతినిధులపై కేసులు నమోదు చేయాలంటే గవర్నర్ అనుమతి తప్పని సరి. ఈ నేపథ్యంలో మూడు రోజుల క్రితమే రాష్ట్ర గవర్నర్ అనుమతి ఇవ్వగా.. రెండు రోజుల క్రితం సీఎస్ కూడా ఈ వ్యవహారంపై విచారణ జరపాలని ఏసీబీకి లేఖ రాసింది. దీంతో రంగంలోకి దిగిన ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఇందులో ఏ1గా అప్పటి మంత్రిగా ఉన్న కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా ప్రైవేటు కంపెనీ సీఈవో బీఎల్ఎన్ రెడ్డిని చేర్చుతూ ఎఫ్ఐఆర్ నమోదు అయ్యింది. ఈ కేసుకు సంబంధించి మొదటగా ఈ ముగ్గురికి నోటీసులు జారీ చేసి అనంతరం విచారణ జరుపనున్నారు.

# బలగం సినిమా గాయకుడు బలగం మొగిలయ్య కన్నుమూత



**నమస్తే హైదరాబాద్ :** వరంగల్ జిల్లా: బలగం సినిమా గాయకుడు బలగం మొగిలయ్య కన్నుమూశారు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన వరంగల్‌లోని సంరక్ష ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. బలగం సినిమా గ్రామీణ నేపథ్యం పాటలతో మొగిలయ్య ఆకట్టుకున్నారు. మొగిలయ్య స్వగ్రామం వరంగల్ జిల్లా, దుగ్గొండి. గతంలో మొగిలయ్య అనారోగ్యంపై ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో కథనాలు వచ్చాయి. దీనిపై ప్రభుత్వం స్పందించి చికిత్స అందించింది. కిడ్నీలు ఫెయిల్ కావడంతో ప్రతి రోజూ డయాలసిస్ చేయించుకుంటున్నారు. ఇవాళ తెల్లవారుజామున ఒక్కసారిగా ఆయన ఆరోగ్యం క్షీణించడంతో మృతి చెందారు. మొగిలయ్య మృతితో టాలీవుడ్?లో విషాదం నెలకొంది. మొగిలయ్య మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో కమెడియన్ వేణు దర్శకత్వంలో తెరకెక్కిన బలగం సినిమా సూపర్ హిట్?గా నిలిచిన విషయం తెలిసిందే. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన ఈ సినిమా ఇండస్ట్రీని షేక్ చేసింది. ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో మర్చిపోయిన మానవ సంబంధాలను ఈ సినిమా ద్వారా వేణు అద్భుతంగా చూపించడంతో బలగం సినిమా అందరినీ ఆకట్టుకుంది.

# జి 20 టాలెంట్ వీసాకు కేంద్రం ఆమోదం..



**నమస్తే హైదరాబాద్ :** గ్లోబల్ అకడమిక్, టెక్నాలజికల్ సహకారం కోసం కేంద్ర హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖ జి 20 టాలెంట్ వీసాను ఆమోదించింది . %+%20 దేశాలకు చెందిన పండితులు, పరిశోధకులు నిపుణులను ఆకర్షించడం, భారతదేశ శాస్త్రీయ, విద్యా పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. సెప్టెంబరులో జరిగిన %+%20 సమ్మిట్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ %+%20 టాలెంట్ వీసా ప్రతిపాదనను తీసుకొచ్చారు. ఇక్కడ సైన్స్ అండ్ టెక్నాలజీలో అత్యుత్తమ ప్రతిభావంతులకు అవకాశాలను సృష్టించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. సమ్మిట్‌లో ప్రధాని మోదీ మాట్లాడుతూ, 'అన్ని దేశాలు వివిధ కేటగిరీల వీసాలను ఎలా జారీ చేస్తున్నాయో, అదే విధంగా మనం కూడా '%+%20 టాలెంట్ వీసా'ని ప్రత్యేక కేటగిరీగా ఏర్పాటు చేయవచ్చు. ప్రపంచ అవకాశాలను అన్వేషించడానికి మా అగ్రశ్రేణి సైన్స్, టెక్నాలజీ ప్రతిభకు ఈ రకమైన వీసా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. వారి ప్రతిభ, ప్రయత్నాలు మన ఆర్థిక వ్యవస్థలకు గణనీయంగా దోహదపడతాయి' జీ20 టాలెంట్ వీసాను ప్రవేశపెట్టడం ద్వారా, భారతదేశం ప్రపంచ విద్య, సాంకేతిక రంగాలలో తన స్థానాన్ని బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తుంది. వీసా భారతీయ సంస్థలకు అసాధారణమైన ప్రతిభను ఆకర్షించడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, కీలక రంగాలలో పురోగతిని పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది.

జి 20 టాలెంట్ వీసా, స్టూడెంట్ వీసా ఫ్రేమ్‌వర్క్ %ూ%-5 సబ్-కేటగిరీ కింద వర్గీకరించారు. పోస్ట్-డాక్టోరల్ పరిశోధన, అకడమిక్ ప్రాజెక్ట్‌లు, ఫెలోషిప్‌లు, ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలలో నిమగ్నమైన వ్యక్తులకు ప్రవేశాన్ని సులభతరం చేస్తుంది. %+%20 దేశాల నుండి అధిక-క్యాలిబర్ ప్రతిభను ఆకర్షించడానికి రూపొందించబడిన ఈ వీసా భారతదేశంలో ప్రపంచ భాగస్వామ్యాలు, ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది. కాగా యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్ కు దేశవ్యాప్తంగా ఉన్నత విద్యా సంస్థలకు వీసాను ప్రోత్సహించే బాధ్యతను అప్పగించింది.

జి 20 టాలెంట్ వీసా అంతర్జాతీయ పండితులు, పరిశోధకులను భారతదేశంలో వివిధ విద్యా, పరిశోధన-కేంద్రీకృత కార్యకలాపాలలో పాల్గొనేలా చేస్తుంది. ఇది ప్రత్యేకంగా సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, అకాడెమియాలోని వ్యక్తుల కోసం రూపొందించారు. క్రాస్-బోర్డర్ అకడమిక్ టెక్నలాజికల్ ఎక్స్ఛేంజ్‌ను సులభతరం చేయడం దీని ప్రధాన లక్ష్యం.

# తెలంగాణ పదో తరగతి పబ్లిక్ పరీక్షల షెడ్యూల్ విడుదల..




**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, డిసెంబర్ 19: తెలంగాణలో పదో తరగతి వార్షిక పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు వచ్చే ఏడాది మార్చి 21వ తేదీ నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. తాజాగా ఇంటర్ వార్షిక పరీక్షల షెడ్యూల్ విడుదలైన సంగతి తెలిసిందే. ఈ జాబితాలోనే తెలంగాణ విద్యాశాఖ 10వ తరగతి వార్షిక పరీక్షల షెడ్యూల్ను కూడా విడుదల చేసింది.పదో తరగతి పరీక్షల పూర్తి షెడ్యూల్ ఇదే

2025 మార్చి 21న ఫస్ట్ లాంగ్వేజ్ ఎగ్జామ్
2025 మార్చి 22 న సెకెండ్ లాంగ్వేజ్
2025 మార్చి 24 న ఇంగ్లీష్ ఎగ్జామ్
2025 మార్చి 26 న మ్యాథ్స్
2025 మార్చి 28 న ఫిజికల్ సైన్స్
2025 మార్చి 29 న బయోలాజికల్ సైన్స్
2025 ఏప్రిల్ 2 న సోషల్ స్టడీస్

పదో తరగతి పరీక్షలు గతంలో మాదిరిగానే 80% మార్కులకు జరగనున్నాయి. వచ్చే ఏడాది 2025-26 నుంచి వార్షిక పరీక్షలు 100 మార్కులకు జరుగుతాయి. ఈ నిబంధనలో మార్చి 21 నుంచి ప్రారంభం అయ్యే మార్కులు 80% మార్కులకు జరగనుండగా 20% మార్కులు ప్రాక్టికల్ ఎగ్జామ్స్ నుంచి కలపనున్నారు. అయితే ఈ ఏడాది పదో తరగతి పరీక్షా ఫలితాలు మార్కుల రూపంలో వెల్లడించనున్నారు. గతంలో గ్రేడింగ్ రూపంలో ఇస్తున్న ఫలితాలను ఎత్తివేస్తూ మార్కులను ప్రకటించనున్నట్లు ఇటీవల విద్యాశాఖ జీవో జారీ చేసింది. వచ్చే అకాడమిక్ ఇయర్ నుంచి పరీక్షా విధానంలోనూ మార్పులను తీసుకురానున్నట్లు విద్యాశాఖ స్పష్టం చేశారు.

# అనుమాస్పద స్థితిలో ఫోక్ సింగర్ మృతి..

**నమస్తే హైదరాబాద్ :** ఇటీవలి కాలంలో.. సోషల్ మీడియాలో పరిచయం వెంటనే ప్రేమ..పెళ్లి కట్ చేస్తే గొడవలు.. విడిపోవడం.. చాలా కుటుంబాల్లో ఇది సర్వ సాధారణంగా మారుతోంది.. మరికొంత మంది అయితే ప్రాణాల మీదికి కూడా తెచ్చుకుంటున్నారు..ఇలాగే ఓ ఫోక్ సింగర్ ప్రేమాయణం పెళ్లి వరకు చేరింది.. పెళ్లి అయ్యి 20 రోజుల గడవకముందే.. ఆ ఫోక్ సింగర్ అనుమానస్పద స్థితిలో మృతి చెందింది. ఈ ఘటన తెలంగాణలో కలకలం రేపింది.. సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం పీర్లపల్లి గ్రామంలో ఫోక్ సింగర్ శ్రుతి అనుమానాస్పద స్థితిలో మరణించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



మృతురాలి బంధువుల వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా మోసర మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన శ్రుతి (ఫోక్ సింగర్)కి సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం పీర్లపల్లి గ్రామానికి చెందిన దయాకర్ అనే

2లో

## మణికొండ మున్సిపాలిటీలో హైడ్రా దూకుడు



**నమస్తే హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా: అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా మణికొండ మున్సిపాలిటీ లో దూకుడు పెంచింది. అల్కాపురి కాలనీ లోని ఓ అపార్ట్‌మెంట్‌లో కమర్షియల్ షెట్టర్స్ ను అధికారులు తొలగించారు రెసిడెన్షియల్‌గా అనుమతులు తీసుకుని కమర్షియల్‌గా వ్యాపార సముదాయాలు నడిపిస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో గత వారం హైడ్రా

2లో

# అనుమాస్పద స్థితిలో ఫోక్ సింగర్ మృతి..

యువకుడితో ఇన్‌స్టాగ్రామ్ లో పరిచయం ఏర్పడింది. అది కాస్త ప్రేమగా మారింది. మృతురాలు శృతి ఒక ప్రముఖ గాయని ఫోక్ సాంగ్స్ పాడుతూ హైదారాబాద్‌లో ఉండేది. ఇదే క్రమంలో దయాకర్ తో ప్రేమలో పడి తరచూ దయాకర్ స్వగృహం అయిన పీర్లపల్లి గ్రామానికి వస్తూ ఉండేది. కాగా, ఇద్దరి తల్లిదండ్రులను ఒప్పించి వివాహం చేసుకోవాలని చూశారు.. అయితే, శృతి తల్లి దండ్రులు ఈ వివాహానికి ఒప్పుకోక పోవడంతో, ఇద్దరూ కలిసి గత ఇరవై రోజుల క్రితం దయాకర్ స్వగృహంలో ఘనంగా పెళ్లి చేసుకున్నారు. పెళ్లి అయిన 20 రోజులకు ఏమైందో ఏమో తెలియదు కానీ, బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫోక్ సింగర్ శృతి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది.. హఠాత్తుగా శృతి ఇలా అనుమానాస్పదంగా మృతి చెందటంతో కుటుంబసభ్యులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు..

విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని గజ్వేల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.. అనంతరం ఆసుపత్రికి చేరుకున్న మృతురాలి బంధువులు బోరున విలపిస్తూ, శ్రుతి ఆత్మహత్య చేసుకోలేదని, తన భర్త, అత్త వాళ్లే శ్రుతిని చంపేశారని ఆరోపిస్తున్నారు. అత్తింటి వేధింపులే కారణమని పేర్కొంటున్నారు..

అసలు శ్రుతి ఎందుకు చనిపోయింది.. అంత కష్టం ఏమొచ్చింది..? కారణాలు ఏంటి అనేది మాత్రం సస్పెన్స్ గానే మిగిలిపోయాయి.. శృతి ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ఘనంగా ఘట్కేసర్లో మినీ క్రిస్మస్ వేడుకలు

ఘట్కేసర్ డిసెంబర్ 19 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని నారాయణ గార్డెన్ లో సి సి ఓ సి కమిటీ పి సి డబ్ల్యూ ఏ జి ఎం పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఘట్కేసర్ మండల్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం మేడ్చల్ నియోజకవర్గం క్రిస్మస్ సంబరాలు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,

డిఎండబ్ల్యూఓ వీణ, ఘట్కేసర్ తాసిల్దార్ రజిని విచ్చేశారు.

ఈ కార్యక్రమంలో క్రీస్తు జననం గూర్చి ముఖ్య ప్రసంగీకులుగా బ్రదర్ ప్రకాష్ సిద్దిపేట అద్భుతంగా వివరించారు, క్రైస్తవ పాటలతో పిల్లల కొరియోగ్రఫీతో పాస్టర్ పాస్టర్ అమ్మల పాటలతో ఉత్సాహంగా క్రిస్మస్ వేడుకలు జరిపించారు, పి సి



డబ్ల్యూ ఏ జి ఎం ఆధ్వర్యంలో ఘట్కేసర్ మండల లోని పాస్టర్స్ కి షూట్స్ మరియు పాస్టర్ అమ్మలందరికీ సారీస్ క్రిస్మస్ కానుకగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి సి డబ్ల్యూ ఏ జి ఎం అధ్యక్షులు అపోస్తుల సురేందర్ పాల్, ప్రెసిడెంట్ రేవ కాపు కుమార్, రేవ ప్రభాకర్, రేవ యేసు రమేష్, రేవ సుక్క జాషువా, రేవ గంధం ఈవెన్స్ పాల్, రేవ రిబ్కా శ్యామ నాతారీ, రేవ సునీత పాల్, రెవరెండ్ దార్ల ఎలిజబెత్, రేవ జోసెఫ్ కుమార్ మాచర్ల, బ్రదర్ డేవిడ్సన్, క్రైస్తవ నాయకుడు బొట్టు కృపానిది, డేనియల్ బందేల ఫిలిప్, దొడ్డి గార్ల కుమార్, సంగీతం డాక్టర్ డి సుందర్ రావు, మేడ్చల్ నియోజకవర్గంలో ఉన్న ఆరు మండలాల పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపాలిటీలో హైడ్రా దూకుడు

కమీషనర్ రంగనాథన్ అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. ఈ క్రమంలో హైడ్రా కమిషనర్ అదేశాల మేరకు అక్రమంగా నడుస్తున్న వ్యాపార సముదాయాలను గురువారం తొలగించారు. ఈ క్రమంలో అధికారులకు వ్యాపారస్తులకు మద్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. మణికొండ మునిసిపాలిటీకి లక్షల రూపాయలు కమర్షియల్ ట్యాక్స్ చెల్లించామని, ఎలా కూల్చివేస్తారంటూ వ్యాపారుల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ బాడా వ్యక్తి ఒత్తిడి మేరకు కూల్చివేతలు చేసారంటూ వ్యాపారుల ఆందోళన చేపట్టారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టారంటూ వ్యాపారులు మండిపడ్డారు.

# అమిత్ షా మంత్రి పదవికి రాజీనామా చేయాలి - చిప్పలపెళ్ళి ఉపేందర్



నాగారం, నమస్తే హైదరాబాద్ (డిసెంబర్ 19) కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని దళిత సంఘాల జేఏసీ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు చిప్పలపల్లి ఉపేందర్ అన్నారు. పార్లమెంటు నిండు సభలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ని అగౌరపరిచి మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. నేడు ఆయన రాసిన రాజ్యాంగం ద్వారానే మంత్రి పదవిలో కొనసాగుతున్న విషయాన్ని మరిచి మాట్లాడడం ఆయన అహంకారానికి నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. ఆయన వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేసి దళితులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దళిత సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేయాలి.

## మాదిగలకు 12%రిజర్వేషన్ అమలు చేయాలి. –మైస ఉపేందర్ మాదిగ



హనుమకొండ డిసెంబర్ 19 నమస్తే హైదరాబాద్ హనుమకొండ జిల్లాకు విచ్చేసిన ఏక సభ్య కమిషన్ ను కలిసి మాదిగలకు జనాభా నిష్పత్తి ప్రకారం వర్గీకరణ చేయాలని, అదే విధంగా జిల్లాల వారీగా వర్గీకరణ చేయాలని ఏకసభ్య కమిటీ కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తర్ వినతి పత్రం ఇచ్చిన మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ రాష్ట్ర కమిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బద్దం రామకృష్ణారెడ్డి నాలుగో వర్ధంతి

పోచారం డిసెంబర్ 19 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపాలిటీ పరిధి పోచారం లో బద్దం రామకృష్ణారెడ్డి నాలుగోవ వర్ధంతి సందర్భంగా అతడి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు పోచారం మున్సిపాలిటీ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులందరికీ కుటుంబ సభ్యులు భోజనం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో అతని కుమారులు ఆయనను స్మరించుకుంటూ మంచికి మారుపేరుగా నిలిచి, కుటుంబ ఉన్నతికై,ప్రజాసేవ కోసం అన్నీ తావై అహర్నిశలు శ్రమించిన ఆయన రాజసం, దర్పం,వ్యవహారశైలి 4 సంవత్సరాలు గడచినప్పటికీ మరువలేకుండా ఉన్నామని, ఆయన హుందాతనం, గంభీరత్వం మధురస్మృతులు, జ్ఞాపకాలు ఎల్లప్పుడూ మా గుండెల్లో పదిలంగా ఉంటాయని భావిస్తు మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ఎల్లప్పుడూ ప్రార్థిస్తూనే ఉంటామని శోకతప్త హృదయాలతో అన్నారు.

ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు: బద్దం లక్ష్మమ్మ మంగా రెడ్డి,భార్య: బద్దం విజయలక్ష్మి, కొడుకులు, కోడళ్ళు శ్రీకాంత్ రెడ్డి– మంజుల, రజనీకాంత్ రెడ్డి–మమత, శశికాత్ రెడ్డి –

విద్యార్థినీవిద్యార్థులకు షూస్ పంపిణీ చేసిన కుటుంబ సభ్యులు




ఆశ, మల్లిఖార్జున్ రెడ్డి, లహరి, రిత్విక్ రెడ్డి, దువీక్ రెడ్డి, రిషీకేశ్ రెడ్డి, రుషంక్ రెడ్డి, దైవాల్ష రెడ్డి, సోనాలి రెడ్డి, మానస రెడ్డి, తన్వీరెడ్డి లు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలు పని చేయడం లేదు అనేది అవాస్తవం - ఎస్ఐ. ఎమ్ ఐలయ్య



నాగారం, నమస్తే హైదరాబాద్ (డిసెంబర్ 19) మండల పరిధిలోని నాగారం బంగ్లాలో సీసీ కెమెరాలు పనిచేయడం లేదు అనేది అవాస్తవం అని నాగారం ఎస్సై ఎమ్.ఐలయ్య అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవలే నాగారం బంగ్లాలో దొంగతనం జరిగిన సందర్భంగా ఓ పత్రికలో సీసీ కెమెరాలు పనిచేయడం లేదని రావడం బాధాకరమైన విషయం అని అన్నారు. గత వారం రోజుల సీసీ ఫుటేజిని పరిశీలించి సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయా లేదా అనేది నిర్ధారించుకోవచ్చని సూచించారు. పత్రికల్లో వార్తలు వ్రాసే ముందు పూర్తి సమాచారం తెలుసుకొని రాయాలని అన్నారు. ఈ సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ వెంకన్న, రైటర్ శేఖర్,కానిస్టేబుల్స్ నారాయణరెడ్డి, కమల్ తదితరులు పాల్గొన్నారు.

# చేంజ్ మేకర్స్ కన్క్లేవ్ కార్యక్రమంలో చేంజ్ మేకర్స్ అవార్డు తీసుకున్న ఘట్కేసర్ మున్సిపాలిటీ




ఘట్కేసర్ డిసెంబర్ 19 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపాలిటీ చేంజ్ మేకర్ అవార్డును అందుకోవడం జరిగింది. 2021 నుండి 2024 వరకు స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా స్వచ్ఛత కార్యక్రమాలు, స్వచ్ఛ సర్వేక్షన్ లో మెరుగైన ప్రదర్శన, చెత్తతో నూతన వస్తువులు తయారు చేయడం మరియు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా స్వచ్ కార్యక్రమాలు మరియు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన మున్సిపాలిటీలకు సి ఎస్ ఈ మరియు ఎం ఓ హెచ్ యు ఏ సంయుక్తంగా ఢిల్లీలో డిసెంబర్ 19 న సిల్వర్ హోక్ హాల్ లో ఏర్పాటు చేసిన చేంజ్ మేకర్స్ కార్యక్రమంలో డా. సునీత నరైన్ (సి ఎస్ ఈ డైరెక్టర్) గారి చేతుల మీదుగా చేంజ్ మేకర్ అవార్డు ను ఘట్కేసేర్ పురపాలక సంగం పి. యోగేశ్వర్ ,స్వచ్ఛ్ సర్వేక్షణ్ ఇంచార్జి అందుకోవడం జరిగింది. చేంజ్ మేకర్స్ అవార్డు వచ్చిన సందర్భంగా ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు అందరి సహాయ సహకారాలతో ఈ అవార్డు గెలిచామని అని అన్నారు.

# భూభారతి చట్టం రూపొందించడం అభినందనీయం

**రైతుల సమస్యలు తక్షణమే పరిష్కారం అవుతాయి**

**తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న**



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి డిసెంబర్ 19: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ప్రజాపాలన కొనసాగిస్తున్నటువంటి క్రమంలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి ధరణి పోర్టల్ ను రద్దు చేస్తూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ భూభారతి "పేరుతో కొత్త ఆర్వార్ చట్టం 2024 ను రూపొందించడం అభినందనీయమని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు.. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి ధరణి పోర్టల్లోని లోపాలను సరిదిద్దుతూ. కొత్త చట్టాన్ని రూపుదిద్దడం జరిగింది. దీనికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులుఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి కవులు .కళాకారులు. మేధావులకు. శాసనసభ్యులకుసలహాలు. సూచనలలు చేసిఈ ఈ చట్టాన్ని రూపొందించినందుకు ధన్యవాదాలు. సామాన్యుల భూ హక్కుల పరిరక్షణ ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం లక్షలాది మందిని నానా తిప్పలు పెట్టినటువంటి ధరణి పోర్టల్ నేటితోటి తొలగించబడింది. కొత్త ప్రభుత్వం రైతు కళ్ళల్లో ఆనందం నింపడం కోసం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి ధరణి పోర్టల్ లో ఉన్నటువంటి తప్పులను సరిదిద్దడం జరుగుతుంది. భూభారత్ చట్టాన్ని ఆన్లైన్లోకి తెచ్చిన తర్వాత 2014కు ముందు సబ్ రిజిస్టర్ వద్ద ఉన్న రికార్డులను అప్డేట్ చేస్తాం 2014 ముందు ప్రభుత్వ భూమి రికార్డుల ఉండి తర్వాత అన్యాక్రాంతమైన భూములను తిరిగి స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలని ఏకైక లక్ష్యంతో ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఈ చట్టాన్ని రూపొందించినందుకు రెవిన్యూ మంత్రి" పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అదేవిధంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్ ఈరోజు నిండు అసెంబ్లీలో స్పీకర్ సమక్షంలో గొట్టిపర్తి కేతిరెడ్డి కాలవ పనుల మంజూరు గురించి మంత్రివర్యులు "ఉత్తంకుమార్ రెడ్డి చలువతో 13 కోట్ల నిధులను మంజూరు చేయించినందుకు మరియు గత 40 సంవత్సరాల కాలంలో ఏ శాసనసభ్యులు పట్టించుకోనటువంటి కాల్వ మరువత్తలను సుమారు 150 ఎకరాల విస్తీనానికి సాగునీరు అందించాలని ఏకైక లక్ష్యంతో దాన్ని మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే గొట్టిపర్తి గ్రామ రైతులు పాక్షణ తుంగతుర్తి మరియు మద్దిరాల మండల రైతుల పక్షాన ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

# దశలవారీగా అభివృద్ధి పనులు : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నానని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు.గురువారం డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడా కాలనీలో భూగర్భ డ్రైనేజీ ఓవర్ ఫ్లో సమస్య ,డ్రైనేజీ ఔట్ లెట్ సమస్యపై జలమండలి అధికారులు,స్థానిక కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పరిశీలించారు. డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారం కోసం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులను కార్పొరేటర్ ఆదేశించారు.పెరుగుతున్న జనాభా దృశ్య భూగర్భ డ్రెయినేజీ పైప్ లైన్ డయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తలెత్తకుండా పనులను ప్రణాళిక బద్దంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి కృషి చేస్తానని అని తెలిపారు.ఎలాంటి సమస్య ఉన్న ఇబ్బంది పడకుండా తనని సంప్రదించాలని స్థానికులకు హామీ ఇచ్చారు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి .ఈ కార్యక్రమంలో నల్లగండ్ల హుడా కాలనీ అధ్యక్షులు జలేందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి కృష్ణ మూర్తి,సీనియర్ నాయకులు, నల్లగండ్ల హుడా కాలనీ వాసులు,స్థానిక నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలపై ...... శేరిలింగంపల్లి కాంగ్రెస్ నేతలు నిరసన ..



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : పార్లమెంట్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా గురువారం కాంగ్రెస్ నాయకులు కవి రాజ్ ఆధ్వర్యంలో చందానగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ నాయకులు ఆందోళన చేపట్టారు.కార్యక్రమంలో ఎంబీసి చైర్మన్ జేరిపాటి జైపాల్, శేరిలింగపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఈ సందర్భంగా అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేసి, ఆయన చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాబాసాహెబ్ అంబేడ్కర్ భారత రాజ్యాంగ శిల్పి మాత్రమే కాకుండా, దేశ సమానత్వ స్ఫూర్తికి ప్రతీక అని అన్నారు. దేశ ప్రజలు ఎప్పటికీ ఆయన సేవలను గౌరవంతో స్మరించుకుంటారు.అంబేడ్కర్పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు అగ్రకుల దురహంకారాన్ని ప్రదర్శిస్తూ, సబ్బండ వర్గాలను అవమానించే విధంగా ఉన్నాయని ఆరోపించారు. వెంటనే అమిత్ షా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, ఆయనను హోం మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని ప్రధాని మోడీని డిమాండ్ చేశారు. ఇది రాజ్యాంగ విలువలకు వ్యతిరేకమన్నారు. వెంటనే ఆయన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని, హోం మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సయ్యద్ గౌస్,మన్నేపల్లి సాంబశివరావు,డివిజన్ అధ్యక్షులు ఆలీ,కట్ల శేఖర్ రెడ్డి,కటికె రాజు,సూరి రాథోడ్,సుధాకర్,కృష్ణ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధు,జెరిపేటి రాజేష్,రాము గౌడ్,యాదయ్య,అక్బర్,హనీఫ్,పద్మ రావు,సద్దిక,శివ కుమార్,నర్సింగ్ రావు మహిళలు పార్వతి,శాంత తదితరులు పాల్గొన్నారు.

# గణపతి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేసిన గురు స్వాములు



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల ప్రధాన చౌరస్తాలో ఓం సాయి కిరణ్ షాప్ వద్ద గణపతి విగ్రహం వద్ద గురువారం ప్రత్యేక పూజలు చేసిన గురు స్వామి నిమ్మల యాదగిరి. గుట్టుపల్లి యాకయ్య గురు స్వామి మాట్లాడుతూ. శబరిమల అయ్యప్పస్వామి కొరకొర కొరకే చలిలో చన్నీళ్ల స్నానం దుప్పట్లు కప్పుకునే రోజుల్లో భూతలు శాయనం మాట జరగకుండా మాటిమాటికి అయ్యప్పను తలుచుకోవడం శత్రువులను స్వామిని దర్శించే గొప్ప గుణం మండల దీక్షతో మనసును పునీతం చేసుకునే క్రతువు. శరణు ఘోషతో దయం తారల్లోని కరుణను వెలికి తీసే సాధన. అయ్యప్ప దీక్ష భక్తితో ఒక ముడీ వేసి ఇరుముడితో ఒడిగా శబరిమాల చేరుకునే భక్తులు. 40 రోజుల దీక్షను నాలుగు కాలాలపాటు కొనసాగించే దక్షతను సాధిస్తారు. మాలన ఇతరులకు వెయనప్పుడు గురు స్వాములు చెప్పే విధంగా కన్నె స్వాములు పాటించవలెను పని కోరారు.

# షెడ్యూల్డ్ కులాలలోని 59 కులాలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు వర్తింప చేయాలి

జస్టిస్ షమీం అక్తర్ ఏకసభ్య కమిషన్ కు వినతి పత్రము అందజేసిన 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్



కాజీపేట్ డిసెంబర్ 19 నమస్తే హైదరాబాద్ దేవేందర్ సింగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసు జస్టిస్ రామచందర్ రాజ్ కమిషన్ నివేదిక 1997 జస్టిస్ ఉషా మేర కమిషన్ నివేదిక 2008 ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల రిజర్వేషన్ హేతుబద్ధీకరణ చట్ట ప్రకారం 2000 సంవత్సరం వీటి ఆధారంగా ఎస్సీలను వర్గీకరించాలని ఈరోజు హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీం అక్తర్ కాంగ్రెస్ పార్టీ 47వ డివిజన్ పక్షాన సందెల విజయ్ కుమార్ వినతి పత్రం సమర్పించనైనది షెడ్యూల్ కులాలలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించనైనది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ వాస్కుల శంకర్ పసునూరి మనోహర్ వసు కుల శీను తొడపాక కిషన్ నాగరాజు ప్రవీణ్ ప్రకాష్ దేవయ్య సమోధర్ చింటూ రవి తగరుని కార్యక్రమంలో పాల్గొన్నారు

# అధికారం కోల్పోయాక రైతులు గుర్తుకొచ్చారా?

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగం రమేష్ గౌడ్



నమస్తే హైదరాబాద్ : గత పాలనలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే పట్టించుకోని మీరు లగచర్ల రైతులను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తారా? ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆర్థిక సంక్షోభంలో ఉన్న రాష్ట్రాము అభివృద్ధి వైపు పయనిస్తుంటే మోకాళ్ళకు అడ్డుపడుతూ ప్రజల్లో సానుభూతి పొందాలని చూస్తున్న బిఆర్ఎస్ నేతల డ్రామాలు రాష్ట్ర ప్రజలు నమ్మేస్థితి లో లేరని కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగం రమేష్ గౌడ్ అన్నారు . సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలు అమలు చేస్తూ గత పాలనలో చెరువులు కుంటలు కబ్జా కబ్జాలకు గురై అక్రమ నిర్మాణాలు వెలిస్తే రాష్ట్ర ప్రభుత్వం సంచలనాత్మకమైన నిర్ణయం తీసుకుని భవిష్యత్తు తరాలకు సహజ సంపదను సృష్టించడానికి ప్రయత్నం చేస్తున్నారని కానీ కొంతమంది రాజకీయ ముసుగులో ప్రజలను రెచ్చగొట్టి అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారన్నారు. గత పాలనలో మల్లన సాగర్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన భూ నిర్వాసితుల జీవితాలు అగమ్య గోచరంగా మారితే పరామర్శించే నాయకుడు ఆదుకునే నాయకుడే లేడని అధికారం కోల్పోయాక లగచర్ల రైతులు గుర్తొచ్చారా? అని గత ప్రభుత్వాన్ని జంగం రమేష్ గౌడ్ ఘాటుగా ప్రశ్నించారు. మల్లన్న సాగర్ భూనిర్వాసిత గ్రామమైన వేములగట్ గ్రామానికి చెందిన రైతు మల్లారెడ్డి తనకు నష్టపరిహారం అందలేదని మనోవేదనతో తన ఇంటి వాసాల తోనే చితి పేర్చి ఆత్మహత్యకు పాల్పడింది మీ పాలనలో కాదా? నష్టపరిహారం అందక మీ పాలనలో ఎంతోమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడింది గుర్తులేదా? అని గత పాలకులను ఘాటుగా ప్రశ్నించారు. అధికారం కోల్పోయాక రైతుల పక్షాన పోరాడుతామని మొసలి కన్నీరు కారుస్తూ లగచర్ల లో రైతులను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగం రమేష్ గౌడ్ అన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్వెట్టర్లు పంపిణీ



నమస్తే హైదరాబాద్ : శంకర్‌పల్లి మండల పరిధి ఎల్వెర్తి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న 38 మంది విద్యార్థులకు చలితీవ్రత పెరుగుతున్న దృష్ట్యా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్?? హ్యూమన్ రైట్స్?? కౌన్సిల్ ఆధ్వర్యంలో జాతీయ చైర్మన్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు శంకర్‌పల్లి ఎస్జేడబ్ల్యూ హెచ్ఆర్సీ మున్సిపల్ చైర్మన్ గండేటి రాజేష్ గౌడ్ రాజశ్రీ దంపతులు గురువారం స్వెట్టర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు శాంతి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలకు సేవ చేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, మహేందర్, విజయలక్ష్మి, హ్యూమన్ రైట్స్?? ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్(బిజెఆర్)



నమస్తే హైదరాబాద్ : అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు అందిస్తుందని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. భువనగిరి మున్సిపల్ పట్టణ పరిధిలోని 8వ వార్డు సీతానగర్ లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పాల్గొని అధికారులు చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే పనులను పరిశీలించి ఇందిరమ్మ యాప్ లో లబ్దిదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి సహకారంతో మునిసిపల్ పరిధిలోని ప్రతి వార్డులో లబ్ధిదారులకు న్యాయం జరిగేలా ఇందిరమ్మ కమిటీలు వేసినట్లు ఆయన తెలిపారు. సర్వే ఆధారంగా అర్హులకు ఇళ్లు మంజూరు చేస్తారాని ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముందుకు వచ్చిందని, లబ్దిదారులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆన్లైన్ అప్లోడ్ అధికారి పాండు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉడత రమేష్, సిరుపంగ నాగరాజ్ గోపి మనమ్మ, కూర నాగేందర్, ఎండి కరీం లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

## తాతకి తెలియకుండా అసెంబ్లీకి మనమరాలు..

అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయంటే వాటిని చూసేందుకు ప్రజల్లోనూ, విద్యార్థుల్లోనూ ఎంతో ఆసక్తి ఉంటుంది. మన ప్రభుత్వాలు ఏ విధంగా పనిచేస్తాయి, చట్టాల రూపకల్పన ఎలా జరుగుతుందో విద్యార్థులకు తెలిపేందుకు ఆయా పాఠశాలలు విద్యార్థులను అసెంబ్లీ సమావేశాలకు తీసుకొని వస్తారు. గ్యాలరీ పాసులు తీసుకొని విద్యార్థులకు సమావేశాలు జరుగుతున్న తీరును ప్రత్యక్షంగా చూపిస్తారు. అలా బుధవారం ఓ స్కూల్ విద్యార్థులు శాసనసభ సమావేశాలు ప్రత్యక్షంగా వీక్షించేందుకు వచ్చారు. విద్యార్థులు వచ్చారన్న విషయం తెలుసుకున్న ఓ ఎమ్మెల్యే సమావేశాల నుంచి బయటకు వచ్చి ఓ పాపను ఆప్యాయంగా దగ్గరకు తీసుకున్నారు. అంతా ఈ విషయాన్ని ఆసక్తిగా గమనిస్తుండగా ఆ పాప ఆ ఎమ్మెల్యే మనవరాలని తెలియడంతో అంతా ఆశ్చర్యానికి గురయ్యారు. ఆయన ఎవరో కాదు కొత్తగూడెం ఎమ్మెల్యే సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కునంనేని సాంబశివ రావు.. ఆయన కొడుకు కూతురు చదువుతున్న స్కూల్ యాజమాన్యం పిల్లలను అసెంబ్లీ సమావేశాలు చూపించేందుకు తీసుకొని వచ్చారు. ఈ విషయం తెలుసుకొని ఆ స్కూల్ విద్యార్థులలో తన మనుమరాలు ఉందని తెలుసుకొని కలవడానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వచ్చారు. తన మనమరాలతో మీ తాత ఎమ్మెల్యే అని మీ స్కూల్ మెంట్స్‌కు చెప్పావా అని అడిగారు. ఎవరికి ఏమి చెప్పలేదు అని తాతకు సమాధానం ఇచ్చింది మనవరాలు.. ప్రస్తుతం దానికి సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## రాజకీయ దురుద్దేశంతో తప్పుడు వార్తలు..... వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా : పీఏసీ చైర్మన్ అరికపూడి గాంధీ



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : తనపై అసత్య వార్త కథనాలు రాసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని, పరువు నష్టం దావా కేసు వేస్తామని పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ హెచ్చరించారు. సీలింగ్ భూములు సమర్పయామి అంటూ ఓ పత్రిక.. తనపై లేనిపోని అవాస్తవాలు.. అర్ధ సత్యాలు, అసత్యాలతో కూడిన ఓ కథనాన్ని వడ్డి వార్చింది. తనకు పత్రికలు అన్నా, మీడియా అన్నా గౌరవం ఉందని, కానీ కొందరు కావాలనే రాజకీయ లబ్ది కోసం మాపై బురదచల్లేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. అందులో భాగంగానే గురువారం ఓ పత్రికలో వచ్చిన కథనం పూర్తిగా అసత్యం, అవాస్తవాలు అని వీటిని తీవ్రంగా ఖండిస్తున్నామని పీఏసీ చైర్మన్ గాంధీ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను రాజకీయంగా ఎదుర్కోలేక,తన పరవుకు భంగం కల్పించేలా అసత్య వార్తలు ప్రచురించిన వారిపై చట్టపరమైన ,న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. దాన్ని ఎవరు రాశారు. ఎందుకు రాశారు అనేది పక్కన పెడితే తాము 2000 సంవత్సరానికి ముందుగానే కుత్బుల్లాపూర్ మండలంలో తమ కష్టార్జితంతో రాజకీయాల్లోకి రాకముందే అక్కడ స్థలాలు కొనుగోలు చేశామన్నారు. నా కుటుంబ సభ్యుల పేరు మీదుగా 4 ఎకరాలు, ఇతరుల ర్ల మీద 7 ఎకరాలు కొనుగోలు చేశామని మొత్తం 11 ఎకరాలు క్లియర్ టైటిల్ ఉన్న భూమిని మాత్రమే కొనుగోలు చేశామన్నారు. తానూ కొన్న ఏ ఒక్క భూమి ఎకరం స్థలం కూడా ప్రభుత్వ భూమి కానీ, ఈనాం స్థలాలు కానీ లేవన్నారు పీఏసీ చైర్మన్ గాంధీ. అలాంటి భూములను కొనుగోలు చేసే అవసరం తనకు లేదన్నారు. కుత్బుల్లాపూర్ మండలంలో తానేదో ఈనాం భూములను, జాగీరు భూములను కొనుగోలు చేసి, ఇంకొన్ని భూములు కబ్జా చేసినట్టు ఆ పత్రిక చేసిన ఆరోపణలు నిజం అని తేల్చే దమ్ముందా.. మీరే ఆరోపణలు వినిపిస్తున్నాయని రాశారు. అంటే వాస్తవాలు కానివే ఆరోపణలు ఎవరికైనా అర్థం అయి ఉంటుందన్నారు.రాజకీయాల్లోకి వచ్చాక తన నియోజకవర్గం శేరిలింగంపల్లిలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయి. నేను ఎక్కడైనా కనీసం గజం స్థలం కూడా కబ్జా చేసినట్టు నిరూపించే దమ్ముందా.. నేను పార్టీ మారిందే భూ కబ్జాలను కప్పిపుచ్చుకునేందుకు అని రాశారు. నేను గత రెండు పర్యాయాలు, దాదాపు 9 సంవత్సరాల పాటు బీఆర్ ఎస్ పార్టీలోనే కొనసాగాను అప్పుడు అదే బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంతోమందిపై చాలా పత్రికల్లో భూ కబ్జాలకు సంబంధించిన వార్తలు కోకొల్లలుగా వచ్చాయి. నాపై ఎన్నడూ కబ్జాలకు సంబంధించిన వార్త అయినా వచ్చిన దాఖలాలు లేవు. కానీ నేను శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా నిజాయితీగా పని చేస్తున్నానని తెలిపారు.తనపై ఆ పత్రికలో అర్ధ సత్యాలు, అసత్యాలతో కూడిన వార్తలు రాపించారు. మీరు ఆరోపిస్తున్నట్టు నేను 30 ఎకరాల భూమిని కబ్జా చేసినట్టు నిరూపిస్తే నేను దేనికైనా సిద్ధమే అన్నారు పీఏసీ చైర్మన్ గాంధీ . ఆ భూమికి నాలా కన్వర్షన్ చేసి కొంతమేర అమ్మానని రాశారు. నేను ఆ 30 ఎకరాలలో కబ్జా చేసినట్టు మీకు నిరూపించే దమ్ముందా..మీరు ఆరోపించినట్టు నిరూపిస్తే ఆ 30 ఎకరాల భూమిని మీకు గాని ఆ పత్రిక సంస్థకు తిరిగి ఇవ్వడానికి తానూ సిద్ధంగా ఉన్నానని గాంధీ తెలిపారు. లేదంటే మీరు రాసినవి అసత్యాలని ఒప్పుకోవడంతో పాటు క్షమాపణ చెప్పాలి. అలాగే మీతో ఎవరు ఎందుకు రాపించారో రాష్ట్ర ప్రజలకు వివరించాలి. లేదంటే మీపై మీ పత్రికపై పరువు నష్టం దావా వేసేందుకు ఏ మాత్రం వెనకాడబోమని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ హెచ్చరించారు.


## మీరు డయాబెటిక్ బాధితులా..?



ప్రపంచవ్యాప్తంగా బిలియన్ల మందికి అన్నమే ప్రధానమైన ఆహారం. ఇది వివిధ రకాలుగా తయారు చేస్తారు. అయితే, ఇటీవలి కాలంలో వైట్‌రైస్‌తో పాటు బ్రౌన్ కూడా విపరీతంగా ప్రాచుర్యంలోకి వచ్చింది. ఈ రెండు రకాలు ఒకే ధాన్యం నుండి వచ్చినప్పటికీ వేర్వేరు ప్రాసెసింగ్ పద్ధతులలో తయారవుతాయి. దీని ఫలితంగా విభిన్న పోషక విలువలు, సంభావ్య ఆరోగ్య ప్రభావాలు ఏర్పడతాయి. వరి పై భాగం.. పొట్టును తీసివేస్తే బ్రౌన్ రైస్ తయారవుతుంది. ఇది గోధుమ రంగులో ఉంటుంది. దీనిని శుభ్రం చేసి బ్రౌన్ కలర్ పోయే వరకు పాలిష్ చేస్తే అది వైట్ రైస్. బ్రౌన్ రైస్‌లో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు వంటి శరీరానికి అవసరమైన పోషకాలు మెండుగా ఉంటాయని అంటున్నారు. అయితే, ఈ బ్రౌన్ రైస్ తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..బ్రౌన్ రైస్ జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుందని నిపుణులు చెబుతున్నారు. బ్రౌన్ రైస్ లో ఉండే ఫైబర్ స్థాయిలు పేగు కదలికలను నియంత్రించడంలో, ప్రేగు కదలికలను సక్రమంగా ఉంచడంలో సహాయపడతాయి. మలబద్ధకం నయం చేయటంలో అద్భుతమైన ఫలితాలను కలిగిస్తుంది. బ్రౌన్ రైస్ తినడం వల్ల బరువు తగ్గించుకోవచ్చునని నిపుణులు చెబుతున్నారు. బ్రౌన్ రైస్ లో పోషకాలు, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. కావున బ్రౌన్ రైస్ తినడం వల్ల బరువు నియంత్రణలో ఉంటుంది. బ్రౌన్ రైస్‌ను తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. కాబట్టి, షుగర్ ఉన్నవారు వైట్ రైస్ బదులు బ్రౌన్ రైస్ తినొచ్చు. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బరువును అదుపులో ఉంచుతుంది. ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అంతేకాదు..బ్రౌన్ రైస్ లో ఉండే పౌష్టిక తత్వాలు గుండె ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. ఇందులో ఉండే ఫైబర్ గుండెకి సంబంధించిన అన్ని రకాల సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. బ్రౌన్ రైస్‌తో శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ని తగ్గించడంలో సహాయపడుతుంది.

## ఆర్బీఐ సంచలన నిర్ణయం..

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారతదేశ ఆర్థిక వ్యవహారాలతో వ్యవహరిస్తుంది. ఆ విధంగా ఆర్‌బీఐ ఎప్పటికప్పుడు కొన్ని ముఖ్యమైన ఆర్థిక, బ్యాంకింగ్ సంబంధిత ప్రకటనలను విడుదల చేస్తుంది. దీనికి సంబంధించి ఇప్పుడు ఆర్‌బీఐ నుంచి ఒక ముఖ్యమైన ప్రకటన వెలువడింది. ఈ ప్రకటనతో ప్రజలు షాక్ అయ్యారు. అంటే ఐదు రూపాయల నాణేల చలామణిని నిలిపివేయాలని ఆర్‌బీఐ యోచిస్తున్నట్లు సమాచారం. దీంతో ఐదు రూపాయల నోట్లు చెల్లుబాటు కావు. ఐదు రూపాయల నాణేలను ఏం చేయాలో తెలియక ప్రజలు అయోమయానికి గురవుతున్నారు.ప్రపంచంలోని ప్రతి దేశం దాని స్వంత కరెన్సీ ని ముద్రించుకుంటోంది. ఇందులో వివిధ విలువలతో కూడిన వివిధ రకాల నోట్లు, నాణేలు ఉంటాయి. ఆ విధంగా భారతదేశం కూడా దాని స్వంత ప్రత్యేక నాణేలు, బ్యాంకు నోట్లను కలిగి ఉంది. ఆ నాణేలు, నోట్లకు ఒక్కో విలువ ఉంటుంది. ఇది ఒక రూపాయి, రెండు రూపాయలు, ఐదు రూపాయలు, 10 రూపాయలు, ఇరవై రూపాయల నాణేలు, అలాగే రూ.10, రూ. 20, రూ.50, రూ.100, రూ.200, రూ.500 వంటి నోట్లు ఉన్నాయి.5 రూపాయల డినామినేషన్‌లను నిలిపివేయడం వెనుక పెద్ద కారణమే ఉంది. ఈ నాణేల తయారీలో మందపాటి మెటల్‌ని ఉపయోగిస్తారు. ప్రస్తుతం భారతదేశంలో రెండు రకాల ఐదు రూపాయల నాణేలు చెలామణిలో ఉన్నాయి. అంటే ఘనమైన




వెండి ఐదు రూపాయల నాణెం, సన్నని ఇత్తడి ఐదు రూపాయల నాణెం. ఇప్పుడు ఈ మందపాటి వెండి నాణేన్ని చెలామణి నుంచి తొలగించాలని ఆర్‌బీఐ యోచిస్తోంది. దీనికి ప్రధాన కారణం ఈ నాణెం తయారీకి అయ్యే ఖర్చు ఎక్కువ. అంటే ఈ ఐదు రూపాయల నాణెం తయారీకి ఉపయోగించే లోహంతో రేజర్ బ్లేడ్ల వంటి వాటిని తయారు చేయవచ్చని అంటున్నారు. రేజర్ బ్లేడ్ రూ.5 నుంచి రూ.10 వరకు అమ్ముడవుతున్న నేపథ్యంలో ఐదు రూపాయల నాణేనికి 5 రేజర్ బ్లేడ్ లను తయారు చేసేందుకు అదే పరిమాణంలో ఉండే లోహాలను ఉపయోగించడం మంచిది కాదని ఆర్ బీఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే మందపాటి ఐదు రూపాయల నాణెలను చలామణి నుంచి తొలగించింది.ఇక్కడ గమనించదగ్గ విషయం ఏమిటంటే, మందపాటి ఐదు రూపాయల నాణెం రద్దు చేయబడినప్పటికీ, ఇత్తడి ఐదు రూపాయల నాణెం చెలామణిలో ఉంటుంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..